ప్రజాశక్తి
శనివారం 7 డిసెంబర్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ఎర్రజెండాకే పోరాడే సత్తా

బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

- ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు
- జిల్లా మహాసభ ప్రారంభం
- తొలిరోజున నరసరావుపేటలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ
- నేడు, రేపు ప్రతినిధుల సభ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి/పల్నాడు జిల్లా

ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేశక్తి ఎర్ర జెండాకే ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. ఆ పార్టీ పల్నాడు 25వ జిల్లా మహాసభ జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శుక్రవారం ప్రారంభమైంది. తొలిరోజు పట్టణంలో భారీర్యాలీ, పల్నాడు బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అధ్యక్షత వహించగా బాబూరావు మాట్లాడారు. ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయపోవడం వల్ల తమ పార్టీ పోరుబాట పట్టిందన్నారు. ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ సిపిఎం, ఎర్రజెండా ఉంటాయన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని బాదుడే..బాదుడు అంటూ ఉపన్యాసాలు చెప్పిన చంద్రబాబు అప్పుడే రెండు సార్లు ఛార్జీల పెంపునకు ఎలా అనుమతిచ్చారని ప్రశ్నించారు. ప్రధాని మోడీకి దాసోహం ప్రజలపై అంటూ కూటమి భారాలేస్తోందన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని, డిఎస్‌సి నోటిఫికేషన్ వెంటనే ఇస్తామని తొలి సంతకం చేసి ఆరు నెలలైనా ఇంత వరకు అతీగతీ లేదన్నారు. ఉద్యోగం ఇవ్వకపోతే రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని, దానిపైనా మాట్లాడటం లేదని విమర్శించారు. పల్నాడు ప్రాంతంలో సిమెంట్ ఫ్యాక్టరీలు నిర్మిస్తామని భూములు తీసుకున్న అధినేతలపై చర్యలు లేవన్నారు. రైతుల పిల్లలకు ఉద్యోగాలిస్తామని భూములు 20 ఏళ్లుగా తీసుకుని ఎటువంటి స్పందన లేదన్నారు. వైఎస్ జగన్‌కు చెందిన భూములను ఇటీవల పవన్ కల్యాణ్ పరిశీలించినా, ఆ తరువాత ఎటువంటి స్పందనలేదన్నారు. పత్తి, ధాన్యం పంటలకు మద్దతు ధరలు లభించడం లేదని, సిసిఐ కేంద్రాల్లో రైతులకు న్యాయం జరగడం లేదని అన్నారు. పవన్ కల్యాణ్ సనాతన ధర్మం కోసం పాకులాడుతుంటే తాము రాజ్యాంగ బద్ధమైన పాలన కోసం పోరాడుతున్నామని చెప్పారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ చేతిలో పవన్ కల్యాణ్ పావుగా మారారని విమర్శించారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం సమగ్ర భూ సర్వే అని అసమగ్ర సర్వేతో ముగించిందన్నారు. గ్రామాల్లోని భూములను ప్రపంచంలోని బడాబాబులకు కట్టబెట్టేందుకు ఏయే ప్రాంతాల్లో ఏ పంటలు పండుతాయి? భూముల స్వరూపం, వసతులపై కేంద్ర ప్రభుత్వం సర్వే చేయిస్తుందని

▶ 2లో

మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న పాశం రామారావు

14, 15 తేదీల్లో సిపిఎం గుంటూరు జిల్లా మహాసభ

ప్రజాశక్తి-గుంటూరు

సిపిఎం గుంటూరు జిల్లా 25వ మహాసభను ఈనెల 14, 15 తేదీల్లో గుంటూరులో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రకటించారు. గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో జరిగే ఈ మహాసభల ప్రదేశానికి సీతారాం ఏచూరి నగర్‌గా, హాల్‌కు వల్లభనేని సాంబశివరావు ప్రాంగణంగా నామకరణం చేశామన్నారు. ఈ మేరకు బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మొదటి రోజు ఉదయం 10 గంటలకు జరిగే ప్రారంభ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు, డి.రమాదేవి, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. గత మూడేళ్ల కాలంలో పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలు, పోరాటలను సమీక్షించుకొని, భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకుంటామని చెప్పారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై తీర్మానాలు చేస్తామన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల కాలంలో నిత్యావసర సరుకులు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు నానాటికి పెరుగుతున్నాయన్నారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు కొనసాగుతున్నాయన్నారు. జమిలీ ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులపై పెత్తనం చేసేందుకు కేంద్రంలోని బిజెపి సిద్ధమైందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని ఇచ్చిన హామీ అమలు కావట్లేదని, మద్యం అమ్మకాలు పెరిగాయని, వీధివీధిన బెల్టుషాపులు ఏర్పాటు చేసి నిత్యం మద్యం మత్తులో ఉంచుతున్నారని అన్నారు. హామీలు అమలు చేయకపోగా ట్రూఅప్ ఛార్జీల పేరుతో రూ.16 వేల కోట్లు విద్యుత్ భారం మోపటం అన్యాయన్నారు. జిల్లాలో గత అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకుని నివాసముంటున్న సుమారు లక్ష కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం దీర్ఘకాలంగా ఆందోళన చేస్తోందని చెప్పారు. టిడిపి అధికారంలోకి వస్తే అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు, స్థలాలు ఇస్తామని వాగానం చేసిందని, దాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తామని గతంలో టిడిపి, వైసిపి వాగ్దానం చేసి నిధులు కేటాయించలేదన్నారు. సిపిఎంతోపాటు వివిధ సంఘాలు దీని కోసం

▶ 2లో

మోటార్లకు మీటర్లు పెట్టం

- రైతులు అంగీకరిస్తే రిలయన్స్ కంపెనీ సీబీసీ ప్లాంట్ల ఏర్పాటు
- పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి గొట్టిపాటి రవికుమార్

ఆల్కలిన్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించబోమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. రైతులు సుముఖంగా ఉంటే రిలయన్స్ కంపెనీ సీబీజీ (బయో గ్యాస్) ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతామన్నారు. ఫణిదంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, సత్తెనపల్లి పట్టణంలోని రఘురాం నగర్‌లో కన్నా రంగయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.1.30 కోట్లతో నిర్మించిన ఆల్కలీన్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణతో కలిసి మంత్రి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆస్పత్రులు, పాఠశాలలు, హాస్టల్స్ ఇలా చాలా ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉందన్నారు. త్వరలోనే తన సొంత ఖర్చుతో మరికొన్ని వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తానని చెప్పారు. వెనకబడిన పల్నాడు ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రిలయన్స్ కంపెనీతో సిఎం

▶ 2లో

రొంపిచర్ల, తాళ్లపల్లిలో కేంద్రీయ విద్యాలయాలు

ప్రజాశక్తి-పల్నాడుజిల్లా

జిల్లాలోని రొంపిచర్ల, తాళ్లపల్లి గ్రామాల్లో కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటుకు కేంద్రం అనుమతిచ్చిందని నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు తెలిపారు. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ దేశవ్యాప్తంగా 85 కొత్త కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటుకు ఆమోదం తెలపగా పల్నాడు జిల్లాలో రెండు ఉన్నాయని తెలిపారు.

లోపలి పేజీల్లో..

డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

సమావేశం సరే..నిధులేవి..?

పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు విడుదలకాని భోజన ఖర్చులు

మధ్యాహ్న భోజన నిర్వాహకులపై అదనపు భారం

14, 15 తేదీల్లో సిపిఎం గుంటూరు జిల్లా మహాసభ

(మొదటి పేజీ తరువాయి)

దీర్ఘకాలంగా ఉద్యమాలు నడిపాయని, వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, పెదవడ్లపూడి హైలెవెల్ ఛానల్‌ను పూర్తిచేయాలని, నల్లమడ వాగు ఆధునీకరణకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే తేమ శాతంతో నిమిత్తం లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనాలని కోరారు. ఈ అంశాలన్నింటిపైనా మహాసభలో చర్చించి, రాబోయే కాలంలో ఉద్యమ కార్యాచరణను నిర్దేశించుకుంటామని తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు, ఎన్.భావన్నారాయణ, నగర కార్యదర్శి కె.నళినీకాంత్, నాయకులు బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముప్పాళ్లలో ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి రవికుమార్, ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ తదితరులు

మోటార్లకు మీటర్లు పెట్టం

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు చర్యల ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా 500 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు కాబోతున్నాయని, ఉమ్మడి ప్రకాశం జిల్లా కనిగిరి, దర్శి, మార్కాపురం వంటి ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వీటి వల్ల రైతులకు ఆర్థిక చేయూతతోపాటు, యువతకు ఉద్యోగాలు వస్తాయని, సత్తెనపల్లి ప్రాంతంలో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, హస్టళ్లు, ఆస్పత్రుల్లో తాగునీటి ఇబ్బందులు చూసి ఆల్కలీన్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు ఆలోచన వచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పక్కాగా అందించడంలో భాగంగా విద్యార్థుల సంఖ్యను బట్టి స్టీల్ క్యాన్లను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు కూడా తక్కువ ధరకు అందిస్తామన్నారు. క్రమంగా నియోజకవర్గ అంతా ఈ సేవలను విస్తరిస్తామన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు, ఆర్‌డిఒ జి.రమాకాంతరెడ్డి, గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు, కూటమి పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ముప్పాళ్ల మండల కేంద్రంలో రూ.50 ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, నర్సారావుపేట, సత్తెనపల్లి రోడ్డులో రూ.1.20 కోట్లతో కెనాల్ బ్రిడ్జికి మంత్రి శంకుస్థాపన చేశారు. నాయకులు బి.నాగేశ్వరరావు, ఆర్.దేవేంద్రరావు, జి.కోటేశ్వరరావు, ఆర్.మధుబాబు, ఎస్.వెంకట్రావు, ఎస్.గోపాలరావు పాల్గొన్నారు.

పని దినాల సంఖ్యను పెంచాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఉపాధి హామీ పని దినాల సంఖ్యను పెంచాలని జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధా లింగమూర్తి కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గత ఏడాది ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. జిల్లాలోనే మంచి పేరు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. పనులను సరిదిద్దుకునే సలహాలను అందించారు. ఎంపిడిఒ రామకృష్ణ, ఎపిఒ కోటేశ్వరావు, పిఆర్పి రాజు, ఎఈఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఎర్రజెండాకే పోరాడే సత్తా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. పేదలకు ఇచ్చిన 25 లక్షల ఎకరాల వరకు అసైన్డ భూములను బడాబాబులకు కటబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. జగన్ బాటలోనే చంద్రబాబు కూడా పయనిస్తున్నారని, విదేశీ శక్తులు మన సంపదను దోచుకోవడానికి పేదల భూములపై కన్నేశారని అన్నారు. కేరళలో ఉన్న మద్దతు ధరల చట్టాన్ని దేశం మొత్తం అమలు చేయాలన్నారు. రైతులకు మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇవ్వాలన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కె.హరికిషోర్ మాట్లాడుతూ రైతులను లక్షాధికారులను చేస్తామంటూ ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చారని, ఇప్పుడు రైతుల నుంచి పంటల కొనుగోలు కూడా సరిగా లేదని విమర్శించారు. ధాన్యం కొనుగోలుకు అనేక ఆంక్షలు పెడుతున్నారని అన్నారు. వ్యవసాయ విద్యుత్‌కు మీటర్లు పెడితే పగుల గొట్టాలని చెప్పిన నారా లోకేష్ ఇప్పుడు వీటినే సమర్థిస్తున్నారని అన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి రెండేళ్లు దాటినా ఇంత వరకు ఆయా కార్యాలయాల్లో మౌలిక వసతులు లేక ఉద్యోగులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కార్యాలయాలన్నీ ఒకేచోట నిర్మిస్తామని గత ప్రభుత్వం చెప్పినా ఆచరణ లేదన్నారు. జిల్లా కేంద్రంతో ధర్నా చౌక్ ఏర్పాటు చేయాలన్నారు. సాగర్ జలాశయం చెంతనే ఉన్నా బొల్లాపల్లి, వెల్దుర్తి తదితర మండలాల్లో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, సాగు, తాగునీటి సమస్య పరిష్కారం కోసం వరికపూడిసెల ప్రాజెక్టు పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.విద్యాపరంగా పల్నాడు వెనుకబడిందని, సగటు అక్షరాస్యత 53 శాతంగా ఉందని అన్నారు. మిర్చి రైతులకు తెగుళ్ల వస్తే రైతులకు నష్ట పరిహారం అందలేదన్నారు. సిపిఎం జిల్లా నాయకులు డి.శివకుమారి మాట్లాడుతూ టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు రాజకీయ లబ్ధికోసం మోడీ మోచేతి కింద నీళ్ల తాగుతూ రాష్ట్ర ప్రయోజనాలను, సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్నారని దుయ్యబట్టారు. ఈ విధానాలపై ఉద్యమిస్తామన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శన

మహాసభ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధులు ఎర్ర జెండాలతో అలంకరించారు. సత్తెనపల్లి రోడ్డులోని కోట సెంటర్ నుండి బహిరంగ సభ వేదికైన పల్నాడు బస్టాండ్ వరకు సిపిఎం శ్రేణులు ఎర్ర దుస్తుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. వేదికపై ప్రజానాట్య మండలి కళాకారులు జగన్, టి.పెద్దిరాజు, సుందరయ్య, నాగమ్మ భాయ్, టి.కోటేశ్వరరావు విప్లవ గేయాలు ఆలపించారు. విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో కోలాటం, డప్పు కళాకారుల ప్రదర్శన, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, సీనియర్ నాయకులు ఎవికె దుర్గారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, ఏపూరి గోపాలరావు, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, ఎస్.ఆంజనేయులు నాయక్, జి.రవిబాబు, నాయకులు సిలార్ మసూద్, సయ్యద్ రబ్బాని, ఉమశ్రీ, మల్లీశ్వరి, విమల, బాలకృష్ణ, మస్తాన్‌వలి, కె.రామారావు, టి.శ్రీను, టి.హనుమంతరావు, హనుమంతరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర్లు, పి.మహేష్, బి.సూరిబాబు పాల్గొన్నారు.

ఘనంగా నిర్మల హైస్కూల్ దశమ వార్షికోత్సవాలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని ఆత్మకూరు నిర్మల సిబిఎస్ఇ హైస్కూల్ నందు దశమ వార్షికోత్సవాలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు, అసిస్టెంట్ కమాండెంట్ రవి హాజరయ్యారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. నిర్మల హైస్కూల్ నందు విశాలమైన ఆట స్థలం ఉండటం వల్ల విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శిరీషరాణి, సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి - పెదనందిపాడు

మాట్లాడుతున్న ఎపిఎం సుబ్బారావు

పెదనందిపాడు మండల వ్యవసాయ, అనుబంధ రైతు ఉత్పత్తి ధరల పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం శుక్రవారం నిర్వహించారు. మండల ఏపీఎం ఎం.సుబ్బారావు మాట్లాడుతూ సరళీకృత వ్యవసాయ పద్ధతిలో సేంద్రీయ ఎరువుల ద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడం గురించి వివరించారు. మహిళా రైతులకు డ్రోన్ల ద్వారా వ్యవసాయం చేయుట గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఆర్ఐజిపి బోర్డు డైరెక్టర్లు, మహిళా రైతులు పాల్గొన్నారు.

రాజుపాలెం సభలో మాట్లాడుతున్న తహశీల్దార్ శంకర్

రెవెన్యూ గ్రామ సభలు ప్రారంభం

ప్రజాశక్తి - పెదనందిపాడు

భూ సమస్యలు పరిష్కారం కోసమని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభలు శుక్రవారం మొదలయ్యాయి. తొలిరోజు మండలంలోని రాజుపాలెంలో సభ నిర్వహించారు. రెవెన్యూ సమస్యలపై 8 అర్జీలు వచ్చాయి. అందులో ఆరు అర్జీలు విస్తీర్ణ సమస్యలు, రెండు వెబ్ ల్యాండ్ సమస్యలు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ భూ సమస్యలేమున్నా రెవెన్యూ గ్రామసభల్లో విన్నవించి పరిష్కారం పొందొచ్చని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.శంకర్‌బాబు, ఆర్ఐ సాహితీ మోహన్, మండల సర్వేయర్, ఎండోమెంట్ అధికారి, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన నాయీ బ్రాహ్మణ సంఘం

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి మండలంలో నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ కోసం మంత్రి నారా లోకేష్‌ను పలువురు నాయకులు శుక్రవారం కలిసి విన్నవించారు. మంత్రిని కలిసిన వారిలో తాడేపల్లి నాయీ బ్రాహ్మణ కమిటీ అధ్యక్షులు తెంపల్లి దుర్గారావు, నాయీ బ్రాహ్మణ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేషయ్య, ఉపాధ్యక్షులు పి.రామకోటేశ్వరరావు, కోశాధికారి యాదల అంకమ్మ రావు, అద్దేపల్లి నాగరాజు, తాడేపల్లి ఆంజనేయులు, రవి, పాతూరి బుల్లిబాబు, శ్రీకాంత్ ఉన్నారు.

హోంగార్డుల సేవలు వెలకట్టలేనివి

62వ వ్యవస్థాపక దినోత్సవంలో పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమాజ శ్రేయస్సు, ప్రజారక్షణ కోసం హోంగార్డుల సేవలు వెలకట్టలేనివని, భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు జిల్లా క్రీడా ప్రాంగణంలో 62వ హోంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో, సంఘ విద్రోహశక్తుల అణచివేత, ప్రకృతి వైపరీత్యాలు వంటివి సంభవించినప్పుడు పోలీస్‌బలగాలతో పాటు సమానంగా హోంగార్డులు అందించిన సేవలు కీలకమైనవన్నారు. వారి కుటుంబాలకు సంబంధించి ఏమైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ సందర్భంగా 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల విభాగంలో పరుగు పందేలు, షాట్ పుట్, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఎఎస్పీ (ఆర్) వి.సత్యరాజు, డీఎస్పీ (ఎఆర్) జి.మహాత్మా గాంధీరెడ్డి, ఏఓ కెవిడి. రామారావు, ఎస్పీ సిఐ బి.సురేష్‌బాబు, హోంగార్డు ఆర్ఐ ఎస్.కృష్ణ, వెల్ఫేర్ ఆర్ఐ గోపీనాథ్, అడ్మిన్ ఆర్ఐ ఎం.రాజా పాల్గొన్నారు.

రూ.4.5 కోట్ల ఎర్రచందనం స్వాధీనం

తమిళనాడుకు చెందిన ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

తమిళనాడు నుండి పశ్చిమ బెంగాల్‌కు అక్రమంగా తరలిస్తున్న రూ.4.5 కోట్ల విలువ చేసే 1201 కిలోల బరువున్న 49 ఎర్రచందనం దుంగలను గుంటూరు జిల్లా పోలీసులు రెండ్రోజుల కిందట స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో తమిళనాడుకు చెందిన ఇద్దర్ని అరెస్టు చేసినట్లు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ మేరకు వివరాలను మంగళగిరి రూరల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వెల్లడించారు. ఎర్రచందనం దుండలను ఎ4 పేపర్ బండిల్ మధ్యలో పెట్టి లారీలో తరలిస్తుండగా మంగళగిరి మండలం కాజ సమీపంలోని జాతీయ రహదారిపై టోల్‌గేట్ వద్ద తనిఖీల్లో పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఆ సందర్భంలో తమిళనాడుకు చెందిన లారీ డ్రైవర్, క్లీనర్ సారతి కన్నన్, జోయ్ ప్రవీణ్ పరారవ్వగా వారిని గురువారం అరెస్టు చేశారు. ఎర్రచందనం రవాణా వేనుక ఎవరున్నారో దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ చెప్పారు. తమిళనాడు నుండి అస్సాం, గౌహతి పశ్చిమ బెంగాల్లోని సిరుగురి మీదుగా ఎర్రచందనం అక్రమ రవాణాకు వేరే మార్గం కష్టంగా ఉండడంతో ఆంధ్రప్రదేశ్ మీదుగా తరలించేందుకు అక్రమార్కులు ప్రణాళికేసుకున్నారని, రకరకాల పద్ధతుల్లో తరలిస్తారన్నారని చెప్పారు. గంజాయి నియంత్రణపై ఎక్కువ దృష్టి పెట్టామని, గతంతో పోల్చుకుంటే మత్తు పదార్థాల రవాణా తగ్గిందని అన్నారు. సమావేశంలో ఎఎస్‌పి రవికుమార్, డీఎస్పీలు భార్గవి, మురళీకష్ణ, సిఐలు వై.శ్రీనివాసరావు, డి.వినోద్‌కుమార్, రూరల్ ఎస్ఐ సిహెచ్.వెంకట్ పాల్గొన్నారు.

పట్టుబడిన నిందితులు, ఎర్రచందనం దుంగల వివరాలు చెబుతున్న ఎస్పీ సతీష్‌కుమార్

విలీన గ్రామాల సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు కార్పొరేషన్‌లోని విలీన గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. గుంటూరులోని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రూ. 300 కోట్ల నిధులతో గ్రామీణ ఉపాధి హామీ పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. రూ. 8 కోట్లతో రోడ్ల మరమ్మత్తులు, రూ. 76 కోట్ల కార్పొరేషన్ నిధులతో విలీన గ్రామాల అభివద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నల్లమడ, గుంటూరు ఛానల్, గుంటూరు నగరాభివద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రత్తిపాడులో సెంట్రల్ లైటింగ్, ఓల్డ్ మద్రాస్ రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామన్నారు. గోరంట్ల మంచినీటి పథకం 2నెలల్లో పూర్తి చేసి నియోజకవర్గ గ్రామాలకు తాగునీరు అందిస్తామని తెలిపారు. ప్రత్తిపాడు కేంద్రంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ప్రారంభిస్తామన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే రామాంజనేయులు నివాళులు అర్పించారు. వివిధ వ్యాధుల వల్ల ఇబ్బంది పడ్డ చికిత్సలు పొందిన వారికి సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.25 లక్షల చెక్కులను ఆయన అందచేశారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే తెలుగుదేశం లక్ష్యం అన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ గ్రామ సదస్సులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సు లు నిర్వహిస్తున్నట్లు ప్రత్తిపాడు మండల తహశీల్దార్ జీ కరుణ కుమార్ అన్నారు.ప్రత్తిపాడు మండలం లోని కొత్త మల్లయ పాలెం గ్రామం లో. జరిగిన రెవెన్యూ సదస్సు లో రైతులు ఎఫ్ - లైన్ నాలుగు అర్జీలు,మ్యుటేషన్ 4 అర్జీలు,ఆర్ .పీ.పీ ఒక అర్జీ, వాటర్ ఫ్లోయింగ్ డిస్ప్యూట్ ఎట్ అగ్రికల్చర్ ఫీల్డ్ రెండు అర్జీలు,రేషన్ కార్డు సంబంధించి నాలుగు అర్జీలు, మ్యుటేషన్ విత్‌ఔట్ డాక్యుమెంట్ ఒక అర్జీ ఇచ్చినట్లు తెలిపారు.వచ్చిన అర్జీలు పరిశీలించి పరిష్కరిస్తామని తహసీల్దార్ జీ కరుణ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రత్తిపాడు మండల ప్రత్యేక అధికారి ఏ.గాయత్రి దేవి , డిప్యూటి తహసీల్దారు ధర్మ తేజ, ఎండోమెంట్ ఈ ఓ వెంకటేశ్వర్లు,మండల సర్వేయర్ శ్రీనివాసరావు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జీ.రామ కష్ణ, గ్రామ రెవెన్యూ అధికారి బాబు, సర్వేయర్ రియాజ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

రెవెన్యూ గ్రామసభలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరిస్తామని మండల ప్రత్యేక అధికారి ఆర్జే కష్ణారావు అన్నారు. శుక్రవారం కొల్లిపర మండలంలోని వల్లభాపురం గ్రామంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. దేవదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి పద్మావతి.. వల్లభాపురంలోని శ్రీదేవి భూదేవి సమేత జనార్ధనస్వామికి చెందిన సర్వే నంబర్ 397లో 13.08 సెంట్ల దేవాలయం భూములు అన్యాక్రాంతంలో ఉన్నాయని, వాటిని స్వాధీనపరచాలని అర్జీ సమర్పించారు. ఈ సదస్సులో మొత్తం రెవెన్యూకి సంబంధించి 16 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసీల్దార్ గోపాలకష్ణ, డీటీ రాజేష్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, టీడీపీ నాయకులు వంగా సాంబిరెడ్డి పాల్గొన్నారు.

వజ్రబాబును అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి -తాడికొండ

మండలంలోని లాం గ్రామంలో శుక్రవారం తీవ్ర ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది.తాడికొండ

నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వనమా బాల వజ్ర బాబు తొలిసారి నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో గుంటూరు లోని తన కార్యాలయం నుండి వెంకటపాలెం బయలుదేరారు.ఈ నేపథ్యంలో లాం గ్రామం వద్ద వైకాపా నాయకులు కార్యకర్తలు స్వాగత ఏర్పాట్లు చేశారు. లాం ప్రధాన కోడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీలకి అనుమతి లేదని తాడికొండ సీఐ వాసు వారిని అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో నాయకులకు పోలీసులకు తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వెంకటపాలెం దైవ దర్శనానికి వెళుతున్నానని తమన అడ్డుకోవడం ఏమిటని వజ్ర బాబు పోలీసులను ప్రశ్నించారు.వజ్రబాబు వాహనాన్ని అక్కడ నుంచి వెంకటపాలెం పంపించారు. లాం ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలబడి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

IN THE COURT OF VTH ADDL. DISTRICT JUDGE (MAC) E.G. DT. RAJAMAHENDRAVARAM

M.V.O.P.NO.230/2022

Between:

రాయుడు సత్యనారాయణ ...పిటీషనర్

మరియు

1.వై.రాము అండ్ అదర్స్ ...రెస్పాండెంట్స్

2వ రెస్పాండెంట్:

కొండ వినయ్ కుమార్, S/o. రమణయ్య, హిందూవు, వయస్సు 45 సంవత్సరాలు, R/o.D.No.103, గాయత్రి టవర్స్, సాయి బాబు రోడ్డు, గుంటూరు (Owner of Lorry Bearing No.AP35R5228)

...రెస్పాండెంట్.

పై నెంబరు ఒ.పి.లో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక తప్పు దారి పటిస్తూ కాలయాపన చేయుచున్నారు. కాబట్టి సదరు రెస్పాండెంట్ వాయిదా రోజు అనగా 30-12-2024వ తేదిన ఉదయం 10-30 గంటలకు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడును.

రాజమండ్రి

తేది:4-12-2024

పిటీషనర్ తరపు న్యాయవాది,
డి.వి.వి.సత్యనారాయణ,
అడ్వకేట్, రాజమండ్రి
సెల్:9866247159.

తాడేపల్లిలో ట్రాఫిక్ కష్టాలు తీరేదెన్నడు?

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలో ట్రాఫిక్ కష్టాలు రోజురోజుకూ అధికమవుతున్నాయి. ప్రధానంగా కొత్తూరు నుంచి బైపాస్‌కు వెళ్లే సింగిల్ లైన్ బ్రిడ్జి మీద విపరీతంగా వాహనాల రద్దీ ఏర్పడుతోంది. తాడేపల్లి బైపాస్ రోడ్డు ఏర్పడిన తర్వాత బహుళ అంతస్తుల నిర్మాణాలు ఈ ప్రాంతంలో అధికమయ్యాయి. పాఠశాలలకు వెళ్లే బస్సులతోపాటు నిత్యం విజయవాడ తదితర ప్రాంతాలకు వెళ్లే ద్విచక్ర వాహన దారులతో ఉదయం, సాయంత్రం వేళ ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీంతో పాఠశాలలకు సరైన సమయంలో విద్యార్థులు చేరుకోలేకపోతున్నారు. విజయవాడకు పనులు, విధుల నిమిత్తం వారికీ గంటలు తరబడి ఆలస్యమవుతోంది. ప్రభుత్వం ఈ వంతెన స్థానంలో రెండు మార్గాల వంతెన నిర్మిస్తేనే ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని వాహనదారులు భావిస్తున్నారు. మంత్రి నారా లోకేష్ అయినా జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని తాడేపల్లి పట్టణ ప్రజలు కోరుతున్నారు.

SIMS COLLEGE OF EDUCATION

Mangaldas Nagar, Vijayawada Road, Guntur - 522 001.

Contact No. 95816 98888, 98495 03803

ADMISSION NOTIFICATION FOR

SPOT & CAT-B SEATS - 2024

Applications from the eligible candidates for admission into the B.Ed. Course under CAT-B and Spot can be obtained from the office on all working days on or before 13-12-2024.

SECRETARY & CORRESPONDENT

క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని.. విద్యార్థి దశ నుంచే తల్లిదండ్రులు పిల్లలను ఇష్టమైన ఆటల్లో ప్రోత్సహించాలని నెహ్రూ నికేతన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ అన్నారు. స్థానిక బోస్ రోడ్ లోని నెహ్రూనికేతన్ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. నాలుగు రోజులపాటు ఈ క్రీడలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి శేషగిరిరావు, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎన్.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

మహిళ మృతి - డ్రైవర్ సహా 8 మందికి గాయాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వేగంగా వెళుతున్న ట్రావెల్స్ బస్సు వేగం అదుపు తప్పి ఆగి ఉన్న లారీని ఢీకొన్న సంఘటన సుబ్బయ్యపాలెం గ్రామ సమీపంలో శుక్రవారం జరిగింది. ఈ సంఘటనలో ఒక మహిళ మతి చెందగా, డ్రైవర్ తో సహా 8 మందికి స్వల్ప గాయాలయ్యాయి. దీనికి సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుండి కందుకూరు వెళుతున్న ట్రావెల్స్ బస్సు రొంపిచర్ల మండలం అద్దంకి నార్కెట్ పల్లి జాతీయ రహదారి మార్గంలో సుబ్బయ్యపాలెం గ్రామ సమీపంలో గల సత్తాయికుంట దగ్గరకు రాగానే అదుపుతప్పి రోడ్డు మీద ఆగి ఉన్న లారీని ఢీకొంది. సంఘటనలో బస్సులో ముందు సీటులో కూర్చున్న పుట్టపోలు దుర్గమ్మ (56) కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడక్కడే మతి చెందారు. మతురాలు నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం పెదపావని గ్రామానికి చెందిన మహిళగా పోలీసులు గుర్తించారు. సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు మతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ. అశోక్ తెలిపారు.

మాజీ సర్పంచ్ పూరిల్లు దగ్ధం - రూ 5 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం లోని వడ్లమూడివారిపాలెం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున మాజీ సర్పంచ్ మేకల వెంకాయమ్మ పూరిల్లు దగ్ధం అయింది. విద్యుత్ షాట్ సర్క్యూట్ వలన ప్రమాదం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఆ సమయంలో ఇంట్లో నుండి మంటలు రావడంతో ఇంట్లో నిద్రిస్తున్న వెంకాయమ్మకు మెలకువ వచ్చి బయటకు వచ్చి కేకలు వేయడంతో చుట్టు ప్రక్కల వారు వచ్చి మంటలు ఆర్పించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. సమాచారం తెలుసుకున్న నరసరావుపేట అగ్ని మాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పివేశారు. ప్రమాదంలో ఇంట్లో విలువైన వస్తువులు, బంగారం, రూ 2 లక్షల నగదు అగ్నికి ఆహుతి అయ్యాయని రూ 5 లక్షల ఆస్తి నష్టం జరిగిందని కట్టుబట్టలతో మిగిలామని బాధితురాలు వెంకాయమ్మ తెలిపారు.రొంపిచర్ల తహసీల్దార్ బి.నిర్మల పరిస్థితిని సమీక్షించి రూ 2 వేలు ఆర్థిక సహాయం చేశారు. ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం అందించేందుకు కషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కోటేశ్వరరావు, విఆర్ఓ పడాల సుబ్బారెడ్డి, గ్రామ పెద్దలు వడ్లమూడి శివరామయ్య, గుడిపూడి నరసింహారావు ఉన్నారు.

మృతుని ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న మతుని ఆచూకీ రైల్వే పోలీసులు కనుగొన్నారు. మతుడు క్రోసూరు మండలం 88 తాళ్ళూరు కు చెందిన ఆముదాల సీతారామయ్య (63) రైల్వే పోలీసులు గుర్తించారు.సీతారామయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు మతుని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. భార్య సుబ్బమ్మ తో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. నడికూడి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొండవీడులో వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని కొండవీడు గ్రామంలో బుధవారం రాత్రి షేక్ బారాన్ (57) అనే వ్యక్తిపై కొందరు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిర,వి. బాధితుల వివలరా ప్రకారం తలపై గుండెల పై తీవ్రంగా రాడ్లతో కొట్టారు. సమాచారం అందుకున్న 108 అతనిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎడ్లపాడు పోలీస్స్టేషన్లో గురువారం బరాన్ కు సంబంధించిన కుటుంబ సభ్యులు ఎడ్లపాడు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

రూపాయి రూపాయి కూడబెట్టి విజ్ఞాన కేంద్రానికి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విజ్ఞాన కేంద్రం బాధ్యులు లక్ష్మీశ్వరరెడ్డికి నగదు అందజేస్తున్న హుస్సేన్ సాహెబ్

సత్తెనపల్లి మండలం ఫణిదం గ్రామానికి చెందిన సైకిల్ మెకానిక్ షేక్ హుస్సేన్ సాహెబ్ తాను సైకిల్ రిపేర్ల ద్వారా వచ్చిన కొద్దికొట్టి నగదుతో పాటు సామాజిక పింఛను నగదు పొదుపు చేశారు. ఈ మొత్తాన్ని అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన తన భార్య మస్తాన్‌బి పేరిట పల్నాడు విజ్ఞాన కేంద్రం భవన నిర్మాణానికి రూ.10 వేలను విరాళం అందజేశారు. ఒకవైపు పేదరికం, మరోవైపు వృద్ధాప్యమైనా వితరణకు ముందుకు రావడంపై విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కమిటీ చైర్మన్ గుంటూరు విజయ్‌కుమార్ అభినందించారు.

ఉపాధ్యాయుని మృతి ఘటనపై ఫ్యాప్టో నిరసన

ప్రజాశక్తి- వెల్దుర్తి

రాయచోటి కొత్తపల్లి ఉర్దూ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఇజాజ్ అహ్మద్‌ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, మృతుని కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) డిమాండ్ చేసింది. ఈ మేరకు మండలం కేంద్రమైన వెల్దుర్తిలో ఉపాధ్యాయులు శుక్రవారం నిరసన చేపట్టారు. విద్యార్థులు పెడతోవ పడుతున్నారని, మద్యం, గంజాయి లాంటి వ్యసనాలకు బానిసలై పైశాచిక చర్యలకు పాల్పడుతున్నారని, ఇవి తీవ్ర ఆందోళనకర పరిణామాలని అన్నారు. ఈ విషసంస్కృతి నియంత్రణకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. నిరసనలో నాయకులు వి.వి. రవికుమార్, అంకాలయ్య, శివకోటి, వెంకటేశ్వరరెడ్డి, సువర్ణ పాల్గొన్నారు.

ఖాళీల భర్తీకి కృషి : ఇన్‌ఛార్జి ఎడిఎ

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి- మాచర్ల

'ప్రాధాన్యతకు నోచని పాడిరైతులు' అనే శీర్షికన ప్రజాశక్తిలో గురువారం ప్రచురితమైన కథనంపై మాచర్ల పశు వైద్యశాల ఇన్‌ఛార్జి ఎడి టి.నాగమల్లేశ్వరరావు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. మాచర్ల పశువైద్యశాల ఎడి పోస్టు ప్రస్తుతం ఖాళీగా ఉన్నందున గురజాల ఎడిగా విధులు నిర్వహిస్తున్న తాను మాచర్లకు ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురజాల పశువైద్యశాల పరిధిలో కూడా సిబ్బంది కొరత ఉన్నందున వారానికి ఒకరోజు మాచర్ల పశువైద్యశాల విధులకు హాజరవుతానని తెలిపారు. మాచర్ల పశువైద్యశాల రోజూవారి విధులకు, రైతులకు ఇబ్బంది లేకుండా పర్యవేక్షిస్తానని పేర్కొన్నారు. వెల్దుర్తి మండలంలోని కండ్లకుంట పశువైద్యశాల ఖాళీ పోస్టును త్వరితగతిన నూతనంగా నియమింపబడే పశు వైద్యాధికారితో భర్తీ అయ్యేలా ఉన్నతాధికారులతో మాట్లాడి చొరవ తీసుకుంటానని తెలిపారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన చల్లా సుబ్బారావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మంత్రి నారా లోకేశ్‌ను ఉండవల్లిలోని ఆయన క్యాపు కార్యాలయంలో నరసరావుపేట టిడిపి సీనియర్ నాయకులు చల్లా సుబ్బారావు శుక్రవారం కలిశారు. నియోజకవర్గ పరిస్థితులను, అభివృద్ధి కోసం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చేస్తున్న కృషిని లోకేశ్‌కు సుబ్బారావు వివరించారు. టిడిపి ప్రతిపక్షంలో ఉండగా పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తించి న్యాయం చేయాలని కోరారు.

సిపిఎం ర్యాలీ, సభ దృశ్యమాలిక

ర్యాలీ ముందు భాగాన నాయకులు

మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

ప్రజానాట్య మండలి కళాకారుల గేయాలాపన

ర్యాలీలో మహిళా రెడ్ డ్రస్ వాలంటీర్లు

సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, కె.హరికిషోర్, జిల్లా నాయకులు డి.శివకుమారి, హాజరైన సిపిఎం శ్రేణులు, ప్రజలు

కుటుంబ వివాదాలతోనే భూ సమస్యలు

- వాటిని సరిచేసుకుంటే పరిష్కారం సులువు
- రెవెన్యూ సదస్సులో పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-ముప్పాళ్ల : కుటుంబ వివాదాల కారణంగా భూసమస్యలు పరిష్కారం కావడం లేదని, వాటిని సరిచేసుకుంటే అర్జీల పరిష్కారం సులభతరం అవుతుందని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మండలంలోని గోళ్లపాడులో తహశీల్దార్ భవానీశంకర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సభలో కలెక్టర్ మాట్లాడారు. కోర్టు కేసులు, ఇతర వివాదాల్లేని ప్రతి అర్జీనీ పరిష్కరించడానికి రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఏళ్ల తరబడి చిన్నచిన్న కారణాలతో రైతులు, పేదలు భూ వివాద సమస్యలతో చితికి పోతున్నారన్నారని చెప్పారు. ఇలాంటి వాటికి రెవెన్యూ గ్రామ సదస్సులు పరిష్కార వేదికలు కావాలన్నారు. సభలో వచ్చిన ప్రతి అర్జీకీ రసీదు ఇచ్చి గడువులోగా పరిష్కరించాలన్నారు. సర్పంచ్ జి.అప్పమ్మ, ఎంపీడీవో పి.జె విలియమ్స్, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీప్రసాద్, ఈవోపిఆర్డీ రూపావతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వెల్దుర్తి : మండల కేంద్రమైన వెల్దుర్తి సచివాలయంలో సభ నిర్వహించగా పల్నాడు జిల్లా జెసి సూరజ్ గొనెరె హాజరయ్యారు. భూమి కొనుగోలు సమయంలో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకుంటే భూ సమస్యలు ఉత్పన్నం కావన్నారు. సదస్సుకు 17 అర్జీలు రాగా వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించి పరిష్కరిస్తామని జెసి చెప్పారు. మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ షేక్ బాషా, ఎంపీడీవో ప్రసాదరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బాబు నాయక్, ఆర్ఐ మస్తాన్‌వలి, ఈవోపీఆర్డి మకట్‌లాల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కారంపూడి : నరమాలపాడులో సభ నిర్వహించగా ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి మాట్లాడారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. తహసీల్దార్ పుల్లారావు, టీడీపీ నాయకులు పి.పుల్లయ్య, పి.అంజయ్య, యు.లక్ష్మినారాయణ, ఎం.సత్యం పాల్గొన్నారు.

ముప్పాళ్ల మండలం గోళ్లపాడు సదస్సులో అర్జిదార్ల సమస్యలు వింటున్న కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ప్రజాశక్తి - వినుకొండ : మండల కేంద్రమైన బొల్లాపల్లి సభలో ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడారు. రానున్న 3 నెలల్లో సర్వేలన్నీ పూర్తిచేసి ఎవరు ఎక్కడ, ఎంత విస్తీర్ణంలో ఉన్నారో నిర్ణయించి పట్టాలివ్వాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలపై లక్షా 74 వేల 720 అర్జీలు వస్తే అందులో 67,928 అర్జీలు రెవెన్యూకి సంబంధించే ఉన్నాయన్నారు. సమస్యల పరిష్కారం నేపథ్యంలో అధికారులెవరైనా అంచాల కోసం రైతులను ఇబ్బంది పెడితే కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించడంతోపాటు బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఆర్డీవో మధులత, తహశీల్దార్‌తోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు : మండల కేంద్రమైన ఈపూరు సచివాలయం వద్ద సదస్సులో మండల ప్రత్యేకాధికారి, జిల్లా ఉద్యాన శాఖాధికారి సిహెచ్ వెంకటరమణారెడ్డి, తహశీల్దార్ ఎ.నళిని మాట్లాడారు. రీ సర్వే, ఆన్‌లైన్‌లో పేర్ల నమోదు, వారసత్వపు భూ హక్కు, ఇతరత్రా భూ సమస్యలపై అర్జీలు అందజేస్తే నిర్ణీత సమయంలో పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. అనంతరం గ్రామస్తులు 12 అర్జీలను అందజేశారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సర్పంచ్ పి.చెంచయ్య, ఎంపీడీవో కె.ప్రభాకరరావు, వీఆర్వో వెంకటేష్, టిడిపి నాయకులు ఆర్.జగ్గారావు, టి.బాలయ్య, జి.శ్రీనివాసరావు, ఆర్.మురళి, సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు : చినమక్కెనలో సభ నిర్వహించగా తహశీల్దార్ దానియేలు మాట్లాడారు. ఈ స,ంర్భంగా 27 అర్జీలు రాగా వీటిల్లో 23 అర్జీలు కొలతలకు సంబంధించినవి ఉన్నాయి. తొలుత స్థానిక ఎస్టీ కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట మండలం దొండపాడులో సభ న్విహించగా గామ ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ. మురళి, ఎంపిడిఒ టివి కృష్ణకుమారి, తహశీల్దార్ కె.వేణుగోపాలరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి వి.నరేంద్రబాబు పాల్గొన్నారు. భూముల వెబ్‌ల్యాండ్, రీ సర్వేలో అవకతవకలపై ఫిర్యాదులు వచ్చాయి.

ప్రజాశక్తి - నాదెండ్ల : సాతులూరులో సదస్సు నిర్వహించగా 8 అర్జీలు వచ్చాయి. పట్టాదారు పాసుపుస్తకాల కోసం 5, పొలం కొలతల కోసం 3 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార వి.రమణ తెలిపారు. సర్పంచ్ ఎం.శోభారాణి, టిడిపి నాయకులు బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

15 రోజుల్లో కౌల్దార్లకు రుణాలు ఇవ్వాలి

బ్యాంకర్ల సమావేశంలో జేసీ భార్గవ్‌తేజ

ప్రజాశక్తి-గుంటూరు

అర్హులైన కౌలు రైతులు అందరికీ 15 రోజుల్లోగా రుణాలు ఇవ్వాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ అన్నారు.బ్యాంకర్ల జిల్లా కన్సల్టేటీవ్ కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి రివ్యూ కమిటీ (డీఎల్ఆర్సీ) త్రైమాసిక సమావేశం సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ అధ్యక్షతన శుక్రవారం కలక్టరేట్‌లో నిర్వహించారు. సమావేశంలో గుంటూరు జిల్లా వార్షిక ఋణప్రణాళిక 2024 -25కు సంబంధించి వివిధ రంగాల్లో బ్యాంకర్లు సాధించిన పురోగతిపై సమీక్షించారు. జేసీ మాట్లాడుతూ కౌలు రైతులకు రూ.180 కోట్ల ఋణాలు ఇవ్వాలని లక్ష్యం కాగా కేవలం రూ.36.8 కోట్ల ఋణాలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ 15 రోజుల్లో ఋణాలు మంజూరు చేయాలన్నారు. ప్రాధాన్యతా రంగానికి సంబంధించి గహ ఋణాల లక్ష్యం రూ.664 కోట్లకు కేవలం రూ.113.50 కోట్లు (17శాతం) మాత్రమే మంజూరు చేయడాన్ని సమీక్షిస్తూ , ఎలాగైనా లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఋణం తీసుకున్న ప్రతి ఒక్క రైతుని పి.యం.ఎఫ్.బి.వై ప్రధానమంత్రి ఫసల్ బీమా క్రింద అర్హులు చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన పియం విశ్వకర్మ , పియంఈజిపి , పియం ఎఫ్ఎంఈ , పియం స్వానిధి , ముద్రా ఋణాలు అన్నింటికీ సంబంధించి వారం రోజుల్లోగా , మిగిలిపోయిన ఋణాలు యుద్ధప్రాతిపదికన మంజూరు చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బ్యాంక్‌ల పట్ల చర్యలు తీసుకుంటామని చెప్పారు. జనసురక్ష పథకాలైన పియం సురక్ష బీమా యోజన , పియం జీవన జ్యోతి బీమా యోజన పథకాలలో అర్హులైన అందరు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ గుంటూరు రీజనల్ డిజియం జవహర్ , ఆర్‌బిఐ ఎల్‌డిఓ నవీన్, నాబార్డ్ డిజియం శరత్ బాబు , ఎల్‌డియం మహిపాల్ రెడ్డి , జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జేసీ

అంబేద్కర్‌కు ఘన నివాళి



ప్రజాశక్తి మంగళగిరి

మతోన్మాదుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి భారతదేశ ప్రజలు కషి చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు అన్నారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వ విధానాల వలన భారతదేశ లౌకిక తత్వానికి, సమగ్రతకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కూడా ధ్వంసం చేయడానికి పాలకులు కోరుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సీనియర్ నాయకులు పి బాలకష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, పట్టణ నాయకులు ఎం నాగేశ్వరావు, ఎస్ గణేష్, ఎం చంద్రారావు, జే బ్రాహ్మణి, వివిధ ప్రజాసంఘాల నాయకులు షేక్ జానీ బాషా, ఎం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య నగర్‌లో అంబేద్కర్ వర్ధంతి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక 41వ డివిజన్, పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లోని సిహెచ్ హరిబాబు స్మారక భవన్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సభర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షేక్.ఖాశింషమీద్ అధ్యక్షత వహించారు. సీనియర్ నాయకులు ఆది నికల్సన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సిఐటియు గుంటూరు నగర పశ్చిమ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, కెవిపిఎస్ నాయకులు జి.లూథర్‌పాల్ అంబేద్కర్ కృషి, రాజ్యాంగ ప్రాధాన్యతన, ప్రభుత్వ విధానాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో సుందరయ్య నగర్ అభివద్ధి కమిటీ నాయకులు షేక్.మస్తాన్‌వలి, కె.ఆంజనేయులు, మహిళా సంఘం కాలనీ అధ్యక్షులు ఏ.సుకన్య, అచ్యుతకుమారి, కెవిపిఎస్ నాయకులు కిషోర్, ప్రభుదాసు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు వైసిపి జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబుగారు, మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాలరెడ్డి మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా మాజీ మిర్చి యార్ చైర్మన్ నిమ్మకాయల రాజు నారాయణ ,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,దళిత సంఘాల నాయకులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గల్లా మాధవి ఆధ్వర్యంలో...

బాబాసాహెబ్ అంబేద్కర్ దార్శనికత అందరికీ ఆదర్శం కావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షించారు. భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త బాబాసాహెబ్ డా.బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా. శుక్రవారం గుంటూరు లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎన్డీయే కూటమి,యస్సీ సెల్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. టిడిపి నాయకులు మానుకోండ శివ ప్రసాద్,దర్సనపు యాకోబు,లాం వర్ధన్ రావు,రాజీవ్ ఆనంద్, తెలగతోటి సుదీర్,మార్క్,నవమి,మానం శ్రీనివాస్, కొమ్మినేని కోటేశ్వరరావు,ముతినేని రాజేష్, విజయలక్ష్మి,రబ్బాని,గాలం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బహుజన మహాసభ ఆధ్వర్యంలో

బహుజన మహాసభ గుంటూరులో ర్యాలీ నిర్వహించారు. శంకర్ విలాస్ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన ర్యాలీలో వివిధ సంఘాల నాయకులు వై.కోటేశ్వరరావు, జూపూడి శ్రీనివాసరావు, జి ఆర్ భగత్ సింగ్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని సమర్పిస్తే దానిని అమలు చేసే విషయంలో పాలకులు వివక్షత చూపుతున్నారని తెలిపారు. అంతేకాకుండా బహుజన వర్గాలు అన్ని రకాల అణచివేతలకు గురి అవుతున్నారని తెలిపారు. విప్పర్ల ముత్తయ్య, చిరతనగండ్ల వాసు, తుపాకుల లక్ష్మీనారాయణ అర్జున్ రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

శుక్రవారం బి ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయనకు పలువురు ఘనంగా నివాళి అర్పించారు.తుళ్లూరు, మల్కాపురం తదితర గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనం, అస్పృశ్యత, కుల నిర్మూలనకు కషి చేసిన అవిశ్రాంత పోరాట యోధుడు,దళిత,గిరిజన,బహుజన, ముస్లిం-మైనరిటీల జీవితాల్లో వెలుగులు నింపిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని కొనియాడారు. తుళ్లూరులో సిపిఎం నాయకులు పేరం బాబురావు,పి వెంకటేశ్వర్లు,టిడిపి నాయకులు మేరిగ నాగేశ్వరరావు, జెట్టి రమేష్,బిజెపి నాయకులు కంతేటి బ్రహ్మయ్య,సామాజిక కార్యకర్త బుల్లా కోటేశ్వరరావు,మల్కాపురంలో గ్రామ టిడిపి నాయకులు, మల్కాపురం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఏఏ) యాజమాన్య కమిటీ చైర్మన్, దళిత చైతన్య వేదిక నాయకులు గోచిపాత మధు, కూచిపూడి.మరియమ్మ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.

రైతు బజార్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే గళ్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం కష్ణానగర్ లోని రైతు బజార్ ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులను అడిగి వారి సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా చెత్త కుప్పలుగా ఉండటం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో తమ పరిస్థితి చాలా దారుణంగా ఉంటుందని నీళ్ళు నిలిచి చిత్తడిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం రికార్డులను ఎమ్మెల్యే పరిశిలించి విస్తుపోయారు. కొంతమంది రైతుల షాపుల లీజు ముగిసినప్పటికీ ఖాళీ చేయలేదని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చే షాపులకు ఎటువంటి అద్దె లేకుండా ఇవ్వాల్సి ఉండగా, రైతు బజార్ అధికారులు అనధికార వసూళ్ళకు పాల్పడుతున్నట్లు తన దష్టికి వచ్చిందని, ఈ విషయము జే.సి దష్టికి తీసుకెళతానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా ఎటువంటి కనీస సౌకర్యాలు లేని ఈ రైతు బజార్ కు శాశ్వత పరిష్కారం దిశగా తాను అడుగులు వేయనున్నానని,కొత్త రైతు బజార్ నిర్మాణానికి అవసరమయిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ కార్పొరేటర్ మానం పద్మశ్రీ,శ్రీనివాస్ మరియు పార్టీ నేతలు ఉన్నారు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రూ.200 కోట్లు భూముల కబ్జా

ప్రజాదర్బార్‌లో లోకేష్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి తన నివాసంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ శుక్రవారం నాటికి 50వ రోజుకు చేరుకుంది. వైసిపి పాలనలో మంత్రిగా పని చేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నమయ్య జిల్లా మదనపల్లిలో 15 కుటుంబాలకు చెందిన 200 కోట్లు విలువైన భూములకు నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేశారని పట్టణానికి చెందిన బాసాని సునీత, రెడ్డి గోపాల్‌నాయుడు దంపతులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. మదనపల్లి లేడీ డాన్ కట్ట సులోచనను బినామీగా పెట్టి ఫోర్జరీ డాక్యుమెంట్లతో పది కోట్ల రూపాయల విలువైన తన భూమిని ఆక్రమించారని కన్నీటి పర్యంతమయ్యారు. స్థలంలో తాము ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే దాడులకు దిగుతున్నారని వాపోయారు. తమకు రక్షణ కల్పించాలని కోరారు. ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి మండలం గంగవల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని స్థానికులు మంత్రికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అనేక మంది తమ సమస్యలను అర్జీల రూపంలో మంత్రికి అందజేసి పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కరిస్తానని ఆయన హామీనిచ్చారు.

రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అక్రమ్‌కు అభినందనలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ గా శుక్రవారం మంగళగిరి చెందిన టీడీపీ మైనార్టీ నాయకులు షేక్ అక్రమ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అక్రమ్ అంజుమన్ కార్యాలయంలో అంజుమన్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, పలువురు టీడీపీ నాయకులు, ముస్లిం పెద్దలు, యువకులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ సెంటర్లో యువకులు భారీగా మందు గుండు సామాగ్రిని కాల్చి ఆనందోత్సవాలు జరుపుకొని స్వీట్స్ పంపిణీ చేశారు. అంజుమన్ కార్యదర్శి హనీఫ్ షా ఖాదరి, టీడీపీ నాయకులు షేక్ రియాజ్, అమీర్, రంగశెట్టి పెద్దబ్బాయి, ముస్లిం ప్రముఖులు, యువకులు షేక్ అబ్దుల్ మజీద్, సర్దార్, రసూల్, సలీం, ఫిరోజ్, ఖాదరి, హాఫీజ్ తదితరులు అక్రమ్ ను కలిసి అభినందించిన వారిలో ఉన్నారు.

సమస్యల పరిష్కారం దిశగా ప్రజా దర్బార్

ప్రజాశక్తి - మంగళగిరి : గత ప్రభుత్వంలో సమస్యలు చెప్పుకునేందుకు కూడా అవకాశం లేక ఎన్నో ఇబ్బందులు పడిన రాష్ట్ర ప్రజలకు నారా లోకేష్ నిర్వహించిన ప్రజా దర్బార్ ప్రజల సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయటం పట్ల రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని టిడిపి నాయకులు జొన్నాదుల బాలకష్ణ శుక్రవారం సాయంత్రం మాట్లాడుతూ అన్నారు. ప్రస్తుతం 50 రోజుల ప్రజా దర్బారులో 5,810 వినతి పత్రాలు రావటం జరిగింది. ఇప్పటివరకు సుమారు 4,400 సమస్యలకు పరిష్కారం చూపటం చూపించారన్నారు. చొరవ అభినందనీయం అని జొన్నాదుల కొనియాడారు.

హోం గార్డుల పాత్ర శ్లాఘనీయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా ఎస్పి ఎస్.సతీష్‌కుమార్ తెలిపారు. 62వ హెూంగార్డు వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను స్థానిక పోలీసు పేరేడ గ్రౌండ్స్‌లో శుక్రవారం జరిగాయి. హోం గార్డులచే గౌరవ వందనం స్వీకరించి, పేరేడ్‌ను పరిశీలించారు. 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, షాట్ పుట్, లాంగ్ జంప్ మొదలగు విభాగాల్లో మగవారికి, లెమన్ స్పూన్, 100 మీటర్లు, షాట్ పుట్ మొదలగు విభాగాల్లో ఆడవారికి ఈ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన 12 మందికి అవార్డులను పంపిణీ చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ,.క్రైమ్ నియంత్రణ, .సి.ఐ.డి,.టాస్క్ ఫోర్స్, .పోలీస్ అంతర్గత భద్రత ,.పోలీస్ వాహనముల డ్రైవర్లు కంప్యూటర్ ఆపరేటర్లు,.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలందు భద్రత .అనేక టెక్నికల్ విభాగాలలో హోంగార్డులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ట్రైనీ ఐపిఎస్ దీక్ష, అదనపు ఎస్పిలు హనుమంతు, రమణమూర్తి, డిఎస్పి ఏడుకొండల రెడ్డి, డిఎస్పిలు మల్లిఖార్జునరావు, జయరాం ప్రసాద్, అజీజ్, సుబ్బారావు తదితరులు ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, ఉదయ భాస్కర్, శివరామకష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత విద్యకు 'డబుల్ హార్స్' ఆర్థిక సహకారం

ప్రజాశక్తి -తెనాలిరూరల్

తెనాలిలో ఉన్నత విద్యనభ్యసిస్తున్న పలువురు విద్యార్థులకు తెనాలి డబుల్ హార్స్ ఫౌండేషన్ సౌజన్యంతో లెప్ర సొసైటీ రూ 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. శుక్రవారం పాత గవర్నమెంట్ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణి కార్యక్రమంలో లెప్ర సొసైటీ స్టేట్ కోఆర్డినేటర్ రాధిక ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బోధ, కుష్టు వ్యాధిగ్రస్తుల సంక్షేమానికి కషి చేస్తున్న డబల్ హార్స్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఉన్నత విద్య నభ్యసిస్తున్న విద్యార్థుల విద్యాభివద్ధికి లెప్ర సొసైటి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న డబల్ హార్స్ ఫౌండేషన్ కు కతజ్ఞతలు తెలిపారు. స్థానిక నందుల పేట యుపిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ రమాదేవి బాలబాలికలకు రూ. 10 వేలు విలువైన చెక్కులు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఫైలేరియా ఎస్వెచ్చి రవికుమార్, సంస్థ ప్రాజెక్టు అసోసియేట్ ఎ ఎన్ భాష తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి క్వారీ పరిశీలన

ప్రజాశక్తి- మాచర్ల :
మున్సిపల్ మంచినీటి రిజర్వాయర్(మంచినీటి క్వారీ)ని పూర్తి స్థాయిలో నింపనున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. శుక్రవారం ఎస్ఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ వేణుబాబు, డీఈతో కలసి మంచినీటి క్వారీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ పోలూరి మాట్లాడుతూ నాగార్జునకుడి కాలువ నుంచి మంచినీటి క్వారీకి పూర్తిస్థాయిలో నీటి తరలిస్తామన్నారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రణాళికా బద్ధంగా నీటి సరఫరా, వినియోగం ఉంటుందన్నారు. అనంతరం శ్రీశైలం రోడ్డు లోని విశ్వబ్రాహ్మణ కాలనీ కాలువలు, వీధి లైట్లు, రోడ్లులను పరిశీలించారు. మెయిన్ రింగ్ రోడ్ క్లీనింగ్, బ్లీచింగ్ చల్లాలని సిబ్బందికి సూచించారు.

పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ

ప్రజాశక్తి - దుర్గి
వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం దొరికి పోలీస్ స్టేషన్ను వదల డిఎస్పి జగదీష్ తనిఖీ చేశారు. ముందుగా రికార్డులు పరిశీలించారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్సై సుధీర్ కుమార్‌కు సూచించారు. అనంతరం సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

చేనేత కార్మికులకు ముద్ర రుణాల పంపిణీ

ప్రజాశక్తి-ఈపూరు
చేనేత కార్మికులు బ్యాంకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివద్ధి సాధించాలని స్టేట్ బ్యాంక్ మేనేజర్ కె శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో చేనేత కార్మికులకు మంజూరైన ముద్ర రుణాలు 7.50 లక్షల రూపాయల చెక్కులను 15 మంది లబ్ధిదారులకు మేనేజర్ శుక్రవారం అందజేశారు. చెక్కుల పంపిణీలో పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, దండే కోటేశ్వరరావు, దండే సురేష్, ఇడుపులపాటి హనుమయ్య పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-చిలకలూరిపేట
ప్రతి విద్యార్థి భారత నూతన చట్టాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని గుంటూరు జెసి లా కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు. శుక్రవారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని షాది ఖానా దగ్గర ఉన్నటువంటి నారాయణ జూనియర్ కళాశాలలో త్రిపురం సురేంద్ర ప్రసాద్(నాని), కే పుల్లారావు, పి శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నూతన చట్టాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సైబర్ క్రైమ్,(ఆన్లైన్లో జరిగే మోసాలు) డిజిటల్ అరెస్ట్, గహహింస, బాల్యవివాహా లు, మహిళల అక్రమ రవాణా, ప్రభు త్వం నుంచి పౌరులు పొందేటువం టి సేవలు హక్కులు, భారతీయ న్యాయ సంహిత తదితరాంశాలపై మాట్లాడడం జరిగినది. విద్యార్థులు ఈ వయసులోనూతన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తు లో ఎదురయ్యే ఎటువంటి పరిస్థితు లను ధైర్యంగా ఎదుర్కోవచ్చునని వారన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలకష్ణ గారు ఏఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు మేకపో తుల నాగేశ్వరరావు, మెగావత్ సా యి నాయక్, మనోహర్, నాయుడు సాయి శ్రీనాథ్,అన్నం శ్రీనివాస్, పాత పట్నం గోపి,జెసి లా కళాశాల విద్యా ర్థులు సతీష్,మాలిని, సిహెచ్ లీలా పవన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే సమాజ సేవ అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-ముప్పాళ్ల
బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయ సేవా పథకంలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి,విద్యార్థినిలకు వ్యాసరచన,చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే సమాజ సేవ దక్పథంతో నాయకత్వ లక్షణాలను అలవరుకోవాలన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

ప్రజాశక్తి- మాచర్ల రూరల్
అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, భావ ప్రకటన, సమ న్యాయాలను రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు అన్నారు. ప్రపంచ మేధావి, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి శుక్రవారం మాచర్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. దళిత బహుజన బీంసేన, డప్పు, జానపద కళాకారులసంఘం ఆధ్వర్యంలో మాచర్లపార్క్ సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి కమీషనర్ పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ వేణుబాబు మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్‌ను ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ దళితుల సామాజికరాజకీయ హక్కులు, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు.

అమరావతి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమరావతి సత్తెనపల్లి క్రాస్ రోడ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బి సూరిబాబు, ధారా ప్రసాద్, తాటిపోయిన సుబ్బారావు ,వెంకటేశ్వరరాజు, తోకల సూరిబాబు పాల్గొన్నారు.

ఈపూరు: మండల కేంద్రమైన ఈపూరు సాంఘిక సంక్షేమ వసతి గృహంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ నాయకులు మీసాల ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

చిలకలూరిపేట: భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబే ద్కర్ 68 వ వర్ధంతిని తెలుగు దేశం పార్టీ శ్రేణులు శుక్రవారం నాడు ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక ఎన్ ఆర్ టి సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వరకు ఎల్.సి. సెల్ నేతల ఆధ్వర్యంలో ముందుగా పార్టీ కార్యాలయం నుండి నరసరావుపేట సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించి విగ్రహానికి పూల మాల లు వేసి, జోహార్ అంబేద్కర్ నినాదా లతో ఘనంగా నివాళులు

అర్పించా రు.అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి పూల మాలలు వేశారు.

వినుకొండ: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని శివయ్య భవన్ లో సిపిఐ వినుకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడారు.

పల్నాడు జిల్లా: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్.పి కార్యాలయంలో పోలీసు సిబ్బంది, కలెక్టరేట్ లో కార్యాలయ సిబ్బంది టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు,టిడిపి నాయకులతో కలిసి నివాళు లర్పించారు. టిడిపి జిల్లా కార్యాలయంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన బాబు బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలు మాలవేసి ఘన నివాళులు అర్పించారు. గడియార స్తంభం సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, దళిత సంఘాల నాయకులు గోదా జాన్ పాల్, గోదా రమేష్ కుమార్, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలేశారు.





విజయపురిసౌత్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయపురిసౌత్లో నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించినట్లు తెలిపారు. స్థానిక పీటీజీ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ శామ్యూల్ జోబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల కోసం పాటుపడ్డ మహానీయుడని కొనియాడారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళు లర్పించారు.

100 రోజుల ప్రణాళిక పురోగతి నివేదికలివ్వండి..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
డిసెంబరు 11, 12 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న జిల్లా కలెక్టర్ల సమావేశం కోసం జిల్లాలో 100 రోజుల ప్రణాళిక పురోగతి నివేదికలు సమర్పించాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. నరసరావుపేట కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇసుక పాలసీ, ఫించన్ పంపిణీ, మద్యం పాలసీ, అన్నా క్యాంటీన్లు, సాగునీటి పథకాలు, రెవెన్యూ సదస్సులు, పీజీఆర్ఎస్, రోడ్ల మరమ్మతులు వంటి అంశాలకు సంబంధించిన వివరాలు త్వరితగతిన అందించాలన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో వసతులను మెరుగుపరుద్దాం..
రానున్న రోజుల్లో జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో వసతులను మెరుగుపరచడంలో నిమగ్నమవ్వాలని సంక్షేమ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముందుగా బాలికల హాస్టళ్లపై దష్టి సారించాలన్నారు. హాస్టళ్లలో బాలికలకు అత్యవసరమైన వసతులను కల్పించేందుకు, వాటి మరమ్మతులకు అవసరమయ్యే ఖర్చుల వివరాలను అందించాలన్నారు.

ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

ఏరియా ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..
పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు నరసరావుపేట లింగంగుంట్ల వద్ద ఉన్న ఏరియా,(ప్రభుత్వ వైద్యశాల) ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలో ఉన్న వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు అందిస్తున్న సేవలు తదితర వివరాలను సంబంధించిన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

ఎస్సీ కాలనీని సందర్శించిన డీఎంహెచ్‌వో

ప్రజాశక్తి-ముప్పాళ్ల : ముప్పాళ్ల ఎస్సీ కాలనీని డిఎంహెచ్ఓ బి.రవి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైడ్ కాలువలలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రజారోగ్యం దష్ట్యా వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు కాలనీలలో పర్యవేక్షణ చేస్తూ అవగాహన కల్పించాలన్నారు.ఎస్సీ కాలనీలో చర్చి వద్ద ఉన్న బావి నుండి వాడుకునే మంచి నీటి పైపులను సైడు కాలువలలో వేసి ఇళ్ళ నుంచి వాడుకుంటున్నారని, దాని వల్ల నీరు కలుషితమై రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు.

పిడుగురాళ్లను సుందరంగా తీర్చిదిద్దుతాం..

ప్రజాశక్తి-పిడుగురాళ్ల
పిడుగురాళ్ల పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని హొసన్న మందిరం వద్ద మురుగునీటి శుద్ధి కేంద్రానికి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శంకుస్థాపన నిర్వహించారు.. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా నూతనంగా సుమారు రూ. 18 కోట్ల వ్యయంతో మరుగునీటి శుద్ధి కేంద్రం భూమి పూజ,శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...2014-19 మధ్య 6 వేల టిడ్కో ఇళ్ల 85 శాతం ఏర్పాటు చేస్తే గత ప్రభుత్వం 15 శాతం కూడా పర్తి చేయలేదన్నారు. పేద ప్రజలకు ఇవ్వాలంటే కొన్ని టెక్నికల్ ప్రాబ్లంఉన్నాయని, వాటిని అధిగమించి ఈ కూటమి ప్రభుత్వము పేద ప్రజలకు టిడ్కో ఇళ్లను అందిస్తామని తెలిపారు. పట్టణంలలోని ప్రతి ఇంటికి రూ. 135 కోట్లతో కృష్ణ జలాలు అందిస్తామని తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌లను తనిఖీ చేసిన ఎస్పీ

ప్రజాశక్తి - క్రోసూరు
అచ్చంపేట, క్రోసూరు పోలీస్ స్టేషన్‌లను పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలు విని పరిష్కారం కోసం క్రోసూరు సర్కిల్ సిఐ సురేష్, మండల ఎస్సై నాగేంద్రరావు కు పలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా ఫిర్యాదు దారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. క్రోసూరు, అచ్చంపేట పోలీస్ స్టేషన్లలో ఎప్పటి కేసులు అప్పుడు పరిష్కరిస్తూ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. స్టేషన్ కు వచ్చే వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. శాంతి భద్రతలను కాపాడాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, అసాంఘీక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. ప్రజలతో సత్స సంబంధాలు కలిగి ఉండా లన్నారు. అనంతరం క్రోసూరు మండల విలేకరులు క్రోసూరు మండలంలోని స్టేషన్ లో సిబ్బంది కొరత, నివాస గహాల సమస్య గురించి తెలుపగా సి. ఐ సురేష్ ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముందుగా అచ్చంపేట మండలంలోని పులిచింతల ప్రాజెక్టు వద్ద చెక్ పోస్ట్ నిఘా విభాగాన్ని పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఆయన వెంట డీఎస్పీ, సీఐలు, ఎస్సైలు ఉన్నారు.

అంబేద్కర్ మార్గం అనుసరణీయం

ప్రజాశక్తి-గుంటూరు

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్నిశుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్ఓ ఖాజావలి, కలెక్టరేట్ ఏఓ పూర్ణచంద్రరావు, బిసి వెల్ఫేర్ అధికారి మయూరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఎఎన్‌యు

భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చూపిన మార్గం నేటి యువతకు అనుసరణీయమని ఏఎన్ యు ఇన్చార్జి వీసీ ఆచార్య కె.గంగాధరరావు సూచించారు. శుక్రవారం వర్సిటీలోని డాక్టర్ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే మనందరం భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెబుతున్నామన్నారు. తన బాల్యంలో ఎదుర్కొన్న వివక్షతను రూపుమాపేందుకు అహర్నిశలు కషి చేశారని కొనియాడారు. ఆయన మార్గంలో నేటి యువత పయనించడమే ఆ మహానుభావునికి నిజమైన నివాళి అని చెప్పారు. ఇన్చార్జి రెక్టార్ రత్న షీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ జి.సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సురేష్ కుమార్, వికాస అధ్యక్షుడు ఎన్.ప్రసాద్, కార్యదర్శి జె.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు డి.విజయ్ ప్రకాష్, హెచ్ఆర్ఎం విభాగాధిపతి డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడారు.

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నివాళులు..

గుండిమెడలో అంబేద్కర్‌కు నివాళలు

తాడేపల్లి రూరల్ : భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పలు ప్రాంతాల్లో నిర్వహించారు. ఎంటీఎంసీ పరిధిలోని గుండిమెడలో సీపీఎం, కేవీపీఎస్ ఆధ్వర్యంలో గ్రామంలోని మూడు ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కష్ణ, సీనియర్ నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, నాగపోగు విజయరాజు తదితరులు పాల్గొన్నారు. టీడీపీ నాయకులు చిగురుపాటి సుబ్బారావు, నామతోటి రామారావు తదితరులు అంబేద్కర్ చిత్ర పటం వద్ద నివాళులర్పించారు.

కుంచనపల్లి టిడిపి కార్యాలయంలో నివాళులు

కుంచనపల్లిలోని టీడీపీ తాడేపల్లి మండల కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, కంచర్ల రంగారావు, అరవపల్లి శ్రీనివాస్, బిరుదుగడ్డ రమేష్, దాశెట్టి అరుణ, గడ్డం మురళీకష్ణ, మెరుగుమాల నాగేశ్వరరావు, కోలంటి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేశన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. మహాత్మా గాంధి మున్సిపల్ మార్కెట్ భవనంలో వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం అసిస్టెంట్ కమిషనర్ సి.రామకష్ణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబు జగజీవన్ రామ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు పినపాటి రాజశేఖర్, కమిటీ అధ్యక్షులు మేకల సురేష్ తదితరులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

యువతకు స్ఫూర్తిదాయకం

తెనాలిరూరల్ :ప్రపంచ మేధావుల్లో ప్రథములైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అలోచన విధానాలు యువతకు స్ఫూర్తిదాయకమని తెనాలి రెండవ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.రాముల నాయక్ అన్నారు. స్థానిక ఐతానగర్, బిఎస్ఎ సెంటర్ కూడలిలో గురువారం నిర్వహించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, అంజలి ఘటించారు. జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు బొనిగల ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్ర్యమంలో ప్రముఖ న్యాయవాది పిల్లి విద్యాసాగర్, తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్, దళిత ఉద్యమ నేతలు మేకతోటి ప్రభాకర్, డాక్టర్ కనపర్తి బెనహర్ యండ్రపాటి అశోక్ కుమార్ ప్రసంగించారు

అంబేద్కర్‌కు పలు సంఘాల నివాళులు

అంబేద్కర్ వర్ధంతిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్యవేదిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కిదాసు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ యాతాటి అనిల్, కొమ్ము రాయల్, షేక్ దుబాయ్ బాబు పాల్గొన్నారు.

వివిధ పార్టీల ఆధ్వర్యంలో...

మంగళగిరి : మంగళగిరి పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ ఆధ్వర్యంలో చిన్ని తిరుపతయ్య, జాలాది జాన్ బాబు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో షేక్ సలీం, ఆర్.పూర్ణచంద్రరావు, ఆర్.హనుమంతరావు, పాత మంగళగిరిలోని అంబేద్కర్ విగ్రహానికి గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి ఎం రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు.

గుంటూరు కలెక్టరేట్‌లో కలెక్టర్ నాగలక్ష్మి, జెసి తదితరుల నివాళి

తెనాలిలో నివాళులర్పిస్తున్న టూటౌన్ సిఐ తదితరులు

తాడేపల్లి : తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం ఆధ్వర్యంలో పంచాయతీ విశ్రాంత కార్యదర్శి వై.మల్లారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేకా అమరారెడ్డి భవన్‌లో సిపిఎం నాయకులు కొట్టె కరుణాకరరావు, గంజి శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు వేశారు.కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు డివి భాస్కరరెడ్డి, కె.మేరి, దశరథరామిరెడ్డి, ఎమ్‌డి బాజ్జీ తదితరులు పాల్గొన్నారు. వైసిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా నాయకులు ఇ.డేవిడ్‌రాజు, ఎస్‌సి సెల్ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు ఎం.ప్రకాష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి ఆధ్వర్యంలో తాడేపల్లి, ఉండవల్లి, పెనుమాక గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు జంగాల వెంకటేష్, డి.జ్యోతిబసు, మండల కార్యదర్శి కొల్లి శేషు, ఎస్‌కె జానీ, వల్లభనేని వెంకటరావు, దారా దాసు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల : భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ రాజనీతిజ్ఞుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని మండల కేంద్రం దుగ్గిరాలలో శుక్రవారం నిర్వహించారు. స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు, నక్క చిరంజీవి, ఉన్నం బాబూరావు, డి.చంటి, జున్ను ఖాన్, ఎన్.రవి, కరీముల్లా వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి - మేడికొండూరు

రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎన్నారై విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.తిలక్‌బాబు అన్నారు. రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపు నిచ్చారు. మేడికొండూరు సమీపంలోని ఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం రక్తదానం ప్రాముఖ్యత, బ్లడ్ గ్రూపుల ప్రభావాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోట శ్రీనివాస్ మాట్లాడుతూ గత నెలలో సుమారు 100 యూనిట్లను బ్లడ్ బ్యాంక్‌కు రక్తదానం ద్వారా అందజేశామని తెలిపారు. తమ కళాశాలలో ప్రతి విద్యార్థికి బ్లడ్ గ్రూపు నిర్వహించి దాన్ని రికార్డు భద్రపరుస్తామని.. అది అవసరమైనప్పుడు తప్పకుండా సహాయపడుతుందని చెప్పారు. మొదటి సంవత్సరం చదువుతున్న వెయ్యి మందికి బ్లడ్ గ్రూప్ నిర్వహించారు. కళాశాల ఏవో సీతారామయ్య, పలువురు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి వేడుకల నిర్వహణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి-మంగళగిరి

జనవరి 9,10 తేదీలలో శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో జరిగే ముక్కోటి ఏకాదశి వేడుకలను పటిష్టంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ కె.దినేష్ రాఘవేంద్ర తెలిపారు. ఉత్సవం నిర్వహణపై శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దిగువ సన్నిధిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొని చర్చించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, ఆలయ ఈవో ఎ.రామకోటిరెడ్డి, అదనపు కమిషనర్ శకుంతల, కార్పొరేషన్ ఇంజినీర్ శ్రీనివాసరావు, ఎస్సై రవీందర్ నాయక్, ఎక్సైజ్ ఎస్సై పద్మజ, డాక్టర్ పి.అనూష, తదితరులు పాల్గొన్నారు.

పింఛను పునరుద్ధరణ కోరుతూ నేడు సదస్సు

ప్రజాశక్తి - తుళ్లూరు

నిలిపివేసిన రాజధాని అమరావతి సామాజిక పెన్షన్ ను పునరుద్ధరించాలని కోరుతూ సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సదస్సు నిర్వహించనున్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో సాయంత్రం 4 గంటలకు సదస్సు ప్రారంభమవుతుంది. సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ అధ్యక్షులు ఎం.రవి అధ్యక్షతన జరిగే సదస్సులో సిఐటియు రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు డి.రమాదేవి, బి.లక్ష్మణరావు పాల్గొంటారు. అంగన్వాడీ, ఆశ, పంచాయతీ, అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టులో పనిచేసే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు అమరావతి సామాజిక పెన్షన్ ఇవ్వాలని, ఇతర స్కీం వర్కర్లకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని, రాజధాని ప్రాంతంలో అంగన్ వాడీ కేంద్రాలకు అద్దెలు పెంచాలని, రాజధాని నిర్మాణ పనుల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని తదితర డిమాండ్లతో సదస్సు నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం. భాగ్యరాజు తెలిపారు. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

ప్లాట్ల రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు ఈ-లాటరీ ద్వారా అందించిన రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లను అధికారులు త్వరితగతిన పూర్తిచేయాలని సి.ఆర్.డి.ఎ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తుళ్లూరు సి.ఆర్.డి.ఎ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డేలో రాజధాని రైతులు పాల్గొని సమస్యలను అదనపు కమిషనర్ దష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్, కాంపిటెంట్ అథారిటీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కేటగిరీ- 5, 6లో అసైన్డ్ భూముల రైతులకు కేటాయించిన నివాస, వాణిజ్య ప్లాట్ల రిజిస్ట్రేషన్లు సైతం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని సూచించారు. గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని కోరారు.

మల్లేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.59 లక్షలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు శుక్రవారం చేపట్టారు. పాత గుంటూరు ఆగస్తేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి సౌమ్యశ్రీ పర్యవేక్షించారు. గత 46 రోజుల హుండి ఆదాయం రూ.59,50,469 లక్షలు సమకూరినట్లు ఆలయ ఉపకమిషనరు శ్రీనివాసరావు తెలిపారు. అన్నప్రసాద వితరణలు ద్వారా రూ.3,36,386 లక్షలు, బంగారం 0.30.900 మిల్లీగ్రాములు, వెండి 259 గ్రాములు, విదేశీ కరెన్సీ 55 డాలర్లు వచ్చాయన్నారు.

దంత వైద్య సేవల విభాగం ప్రారంభం

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలలో దంత వైద్య సేవల విభాగాన్ని స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ శుక్రవారం ప్రారంభించారు. తొలుత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని , ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు : కలెక్టర్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామ సచివాలయం ఆవరణలో తాడేపల్లి మండల తహసీల్దారు డి.సీతారామయ్య అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ.. ఎటువంటి యూజర్ చార్జీలు లేకుండా ప్రజలకు, రైతులు ఈ సేవలను వినియోగించుకోవచ్చని చెప్పారు. అన్ని శాఖల అధికారులూ అందుబాటులో ఉంటారని తెలిపారు. సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ మాట్లాడుతూ.. జిల్లాలో 173 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సులో గ్రామంలోని అసైన్డ్ ల్యాండ్, పట్టాదారు భూ సమస్యలు , ఇళ్ల స్థలాలు సమస్యపై వినతులు అందాయి. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆమరా సుబ్బారావు, బాబు, కాట్రగడ్డ మధు, ఆర్ఐ వేదాంతరావు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల : రైతులు తమ భూమికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే పరిష్కారం పొందడానికి రెవెన్యూ సదస్సులు ఎంతో మేలు చేస్తాయని దుగ్గిరాల తహసీల్దార్ ఐ.సునీత తెలిపారు. మండలంలోని గొడవర్రు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడారు. సదస్సుకు నలుగురు రైతులు అర్జీలు ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన వృద్ధ రైతు దంపతులు నడికుదురు బాబూరావు, వెంకట సుబ్బమ్మలను ఘనంగా వేదికపై సన్మానించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేశంనేని అనిత, సర్పంచ్ విశ్వనాథపల్లి ఉమాదేవి, ఎంపీటీసీ సభ్యులు విశ్వనాథపల్లి శివకుమార్, సర్వేయర్ గోపాల్ రావు, గ్రామ కార్యదర్శి శివ శకర్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డేశ్వరం రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న నాగలక్ష్మి

మందపాడు రెవెన్యూ సదస్సుకు రెండు అర్జీలు

మేడికొండూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు మండలంలోని మందపాడు గ్రామంలో నిర్వహించారు. సదస్సులో రెండు అర్జీలు అధికారులకు అందాయి. కార్యక్రమంలో తహసీల్దారు ఎం.హరిబాబు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించబోయే సాయుధ బలగాలు, కానిస్టేబుల్స్ తదితర ఉద్యోగాలకు సిద్ధం అవుతున్న శిక్షణను రామ్ కీ ఫౌండేషన్, పరవస్తు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందించనున్నట్లు రామ్ కీ ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.వి రామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాయుధ బలగాల నియామకాల్లో భాగంగా 40 వేలకుపైగా కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న, అర్హులైన అభ్యర్థులకు పోటీ పరీక్షల శిక్షణలో పేరొందిన శ్రీధర్ సిసిఇ సెంటర్‌తో కలిసి తమ రెండు ఫౌండేషన్లు సంయుక్తంగా అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన 250 మంది అభ్యర్థులకు గుంటూరు జిల్లా పెదపరిమి (అమరావతి)లోని రాంకీ ఫౌండేషన్ నైపుణ్య కేంద్రంలో శిక్షణ ఇస్తామన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈనెల 22వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో అర్హత పరీక్ష నిర్వహిస్తామని, 25న ఫలితాలు ప్రకటిస్తామని, డిసెంబర్ 28న శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు. ఎంపికైన వారికి శిక్షణతో పాటు ఉచిత వసతి, భోజనం, స్టడీ మెటీరియల్ అందిస్తామన్నారు. అర్హత పరీక్షల్లో పొందిన మార్కులు ఆధారంగా మరొక 750 మంది అభ్యర్థులకు ఉచితంగా ఆన్లైన్ శిక్షణ పొందే అవకాశం ఉందని చెప్పారు. ఇతర వివరాల కోసం రామ్‌కీ ఫౌండేషన్, పరవస్తు ఫౌండేషన్ వెబ్‌సైట్లను గానీ, 9000797789, 7337585959 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

మోకీలు మార్పిడితో అస్థిరత్వం రాకుడదు

ప్రముఖ కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అత్యంత ప్రాచుర్యం పొందిన మోకీలు మార్పిడి శస్త్ర చికిత్స అనంతరం రోగి సంతృప్తికరంగా ఉండడం అనేది వైద్యుడి ప్రధాన కర్తవ్యంగా ఉండాలని ప్రముఖ కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు, సాయిభాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి పేర్కొన్నారు. మోకీలు మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించడం అనేది ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న సమయంలో ఆపరేషన్ తరువాత రోగి అస్థిరత్వంకు గురి కాకూడదని తెలిపారు. శుక్రవారం బెంగళూరులో జరిగిన 69 వ ఇండియన్ ఆర్థోపెడిక్ జాతీయ సదస్సు(ఐ ఓ ఏ కాన్)లో ఇన్స్టబిలిటీ ఆఫ్టర్ టి కె ఆర్ అనే అంశంపై డాక్టర్ నరేంద్ర రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జాతీయ వ్యాప్తంగా 6000 మందికి పైగా ఎముకలు కీళ్ల వైద్య నిధులు ఈ సదస్సుకు హాజరు. ఈ సందర్భంగా డాక్టర్ బూసిరెడ్డి మాట్లాడుతూ మోకీలు మార్పిడి శస్త్ర చికిత్స తర్వాత అతి కొద్దిమంది మాత్రం తరచూ కొన్ని సమస్యలను వ్యక్తపరుస్తున్నారని దీనిపై తన పరిశోధన, పరిశీలన సుదీర్ఘకాలం కొనసాగిందన్నారు. మోకీలు మార్పిడిలో ఇంప్లాంట్ ను అమర్చడం, అవసరం మేరకు ఎముకను కట్ చేయడం అనేది ప్రధాన భూమిక పోషిస్తున్న నేపథ్యంలో వాటి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రోగి శరీరతత్వంపై కూడా అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ నరేంద్ర రెడ్డి వివరించారు.

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

ఎంబిటిఎస్‌లో టెక్‌ఫెస్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

నల్లపాడులోని ఎంబిటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో రెండ్రోజులపాటు జరిగే పాలిటెక్ ఫెస్ట్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ఫెస్ట్‌ను ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవర్ జగన్నాథ్, కొమ్మాలపాటి శ్రీనివాసరావు హాజరై ప్రారంభించారు. ఈ ఫెస్ట్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొని వారు తయారు చేసిన 113 వినూత్న ఆవిష్కరణలను ఫెస్ట్‌లో ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. వివిధ పాఠశాలలకు చెందిన వందల మంది విద్యార్థులు ఫెస్ట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, సమాజానికి ఉపయోగపడే కొత్త ఆవిష్కరణలను రూపొందించాలన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకను, సరికొత్త ఆలోచనలకు రూపం ఇవ్వటానికి ఇలాంటి ఫెస్ట్‌లు దోహదం చేస్తాయన్నారు. పాఠ్యపుస్తకాల్లోని విషయ జ్ఞానంతోపాటు, అదనపు అంశాలను తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంబిటిఎస్ ప్రిన్సిపాల్ టి.శేఖం పాల్గొన్నారు.

మహిళా పాలిటెక్నిక్‌లో పిసిబి వర్క్‌షాప్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషారాణి

స్థానిక గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో శుక్రవారం ఎలక్ట్రానిక్ విభాగం విద్యార్థులకు ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ (పిసిబి) డిజైనింగ్ వర్క్‌షాప్ ప్రారంభం అయ్యింది. రెండ్రోజులపాటు జరిగే ఈవర్క్ షాప్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ఉషారాణి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ సభలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. భవిష్యత్‌లో టెక్నాలజీలో అనేక మార్పులు రానున్నాయని, మార్పులకు తగినట్టుగా విద్యార్థులు కొత్త పద్ధతులు నేర్చుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్స్ విభాగం ఇన్‌ఛార్జి హెచ్ఓడి ఎన్.కిరణ్మయి మాట్లాడుతూ విద్యార్థులు నూతన అవకాశాలను అందిపుచ్చు కోవాలని, ఇలాంటి వర్క్‌షాప్‌ల ద్వారా ప్రాక్టికల్ నాలెడ్జ్ వస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విశిష్ట ఇన్నోవేటర్స్ ఎండి ఎస్.సాందీప్ నిర్వహించారు. విద్యార్థులు ఇండస్ట్రీ అవసరాలకు తగినట్టుగా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని అన్నారు. వర్క్‌షాప్ కోఆర్డినేటర్ ఆర్.స్వాతి మాట్లాడుతూ విద్యార్థులను సరికొత్త టెక్నాలజీ వైపు ప్రోత్సహించాలని ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు కె.గోమతీదేవి, యం.కిరణ్‌కాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశం సరే..నిధులేవి..?

పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు విడుదలకాని భోజన ఖర్చులు

మధ్యాహ్న భోజన నిర్వాహకులపై అదనపు భారం

డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వం నేడు అట్టహాసంగా పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ నిర్వహించటానికి సిద్ధమైంది. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తున్నారు. విద్యార్థులు పాఠశాలలో రోజూ తీసుకునే ఆహారాన్నే తల్లిదండ్రులకు కూడా ఇవ్వనున్నారు. అయితే ఇందుకోసం ప్రభుత్వం ఎలాంటి ప్రత్యేక బడ్జెట్ విడుదల చేయలేదు. మధ్యాహ్న భోజనం తయారు చేసే నిర్వాహకులనే ఆయా ఖర్చులు పెట్టుకోవాలని మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటం చేస్తున్నా అందుకు అవసరమైన నిధులు కేటాయించకపోవటంపై విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే పెద్ద ఎత్తున పేరుకు పోయిన బకాయిలతో అప్పులపాలైన నిర్వాహకులు, ఇప్పుడు అదనపు ఖర్చు ఎక్కడి నుండి తేవాలని సతమతం అవుతున్నారు. ప్రభుత్వం ఆ భారాన్ని నిర్వాహకులపైనే వేయటంతో చేసేది లేది అప్పులు తెచ్చి వంటకు సిద్ధమయ్యారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇందుకు అయ్యే ఖర్చును ప్రత్యేక నిధి రూపంలో విడుదల చేయాలని కోరుతున్నారు. గుంటూరు జిల్లాలో 1064 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో నేడు పేరెంట్స్, టీచర్స్ మీట్ నిర్వహించనున్నారు. విద్యార్థులు చదువులో, ఆటలు, ఇతర అంశాల్లో వారి ప్రగతి గురించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడి తెలుసుకోవచ్చు. దీంతోపాటు, పాఠశాలల్లో సౌకర్యాలపై స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు, ప్రజాప్రతినిధులు హాజరై తలిదండ్రులతో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చే తల్లిదం డ్రులకు, అతిథులకు పాఠశాలల్లోనే మధ్యా హ్న భోజనం ఏర్పాటు చేస్తున్నారు. పాఠ శాలల్లో ప్రతిరోజూ విద్యార్థులకు ఇచ్చే మధ్యాహ్న భోజనం కోసం ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రోజుకు రూ.6.19లు, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు రూ.9.29లు ఇస్తుంది. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటిన నేపథ్యంలో ఈ ధరలు ఏమాత్రం సరిపోవని, పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని ఎప్పటి నుండో ఆందోళనలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే గత మూడు నెలల నుండి బిల్లులు, వేతనాల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లాలో 2150 మంది నిర్వాహకులు ఉన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి రూ.50వేల నుండి లక్ష రూపాయలకుపైగా బకాయిలు ఉన్న వారు ఉన్నారు. ఇప్పటికే అప్పులు తెచ్చి ఏజెన్సీలు నిర్వహిస్తున్నారు. అప్పులు తీర్చకపోవటంతో కొత్త అప్పు కూడా పుట్టట్లేదని వాపోతున్నారు. ఈ క్రమంలో నేడు జరిగే మీటింగ్‌కు అయ్యే ఖర్చు అదనపు భారం మోపారు. విద్యార్థుల సంఖ్యకు రెట్టింపు భోజనాలు తయారు చేయాల్సి ఉంటుంది. తల్లిదండ్రులు ఇద్దరూ హాజరయ్యే వారు, అతిథులతో కలుపుకొని దాదాపు రెండు రెట్లు అదనంగా తయారు చేయాల్సి ఉంటుందని అంచనా. వంద మంది ఉండే పాఠశాలలో 200 నుండి 250 మందికి భోజనాలు తయారు చేయాలి. దీంతో అదనంగా అయ్యే ఖర్చులపై నిర్వాహకులు ఆందోళణ వ్యక్తం చేస్తున్నారు. వీటి కోసం తర్వాత కూడా ప్రత్యేకంగా నిధులు ఏమీ విడుదల చేయబోరు. రోజువారీ బిల్లులలోనే వీటిని కలిపి తర్వాత చెల్లిస్తామంటున్నారు. బకాయిలు పేరుకుపోయి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి విడుదల చేయాలని కోరుతున్నాయి.

ప్రత్యేక బడ్జెట్ ఇవ్వాలి : సిఐటియు

పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు అయ్యే భోజనాల ఖర్చులను ప్రత్యేకంగా విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల యూనియన్(సిఐటియు) నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరు డిఇఒ సి.వి.రేణుకకు యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, నాయకులు కె.శ్రీనివాస్ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పెద్ద ఎత్తున బకాయిలు ఉన్నా, అప్పులు తెచ్చి ఏజెన్సీలు నిర్వహిస్తున్న నిర్వాహకులపై పేరెంట్స్ మీటింగ్ భారం మోపటం సరికాదన్నారు. దీని కోసం తక్షణమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, విడుదల చేయాలని, మూడు నెలల బిల్లులు, వేతన బకాయిలు విడుదల చేయాలని కోరారు.

కార్యాలయానికి తాళం వేసినా వెనక్కి తగ్గని కార్మికులు

అన్యాయంగా ఇళ్లు కూల్చివేశారని ఆందోళన

అధికారులు తాళాలు వేసిన కార్పొరేషన్ కార్యాలయం ముందు ఆందోళన

ప్రజాశక్తి - మంగళగిరి : సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల గుడిసెలను ప్రభుత్వ అధికారులు చట్టాలను ధిక్కరించి అక్రమంగా కూల్చిన విధానానికి నిరసన తెలియజేస్తూ శుక్రవారం తాడేపల్లి ఎసిసి కార్మిక కుటుంబాలు నష్టపరిహార పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో సిమెంట్ ఫ్యాక్టరీ దీక్షా శిబిరం నుండి మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర కార్పొరేషన్ కార్యాలయం వద్దకు చేరుకోగానే కార్పొరేషన్ గేటు కు తాళం అధికారులు తాళం వేశారు. అరగంట పాటు ఎసిసి కార్మిక కుటుంబాలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నవంబర్ 30వ తేదీన గుడిసెలను ఎందుకు కూల్చారని ప్రశ్నించారు. కార్పొరేషన్ కమిషనర్ సమాధానం చెప్పాలని నినాదాలు చేశారు. పావుగంటకు పైగా నినాదాలతో ఒరెత్తడంతో గేటు తాళం తీయడం జరిగింది. కమిషనర్ కార్యాలయ లోపలికి వెళ్లడానికి వీలు లేకుండా మరల కార్యాలయం వద్ద గేటు వేయడం జరిగింది. గేటును చూసుకుంటూ కమిషనర్ ఛాంబర్ కు సమీపానికి కార్మిక కుటుంబాలు చేరుకున్నాయి. నష్టపరిహార పోరాట కమిటీ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. కమిషనర్ ఏ విధంగా గుడిసెలను కూల్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు నష్టపరిహారం చెల్లించమని చెప్పినప్పటికీ ఏ విధంగా కూల్చారని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ న్యాయం చేస్తామని గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. హామీ మేరకు ఆందోళన చేస్తున్నామని తెలియజేశారు. అలాంటి పరిస్థితులు రాత్రికి రాత్రే ఎసిసి ఫ్యాక్టరీ భూముల్లో ఉన్న ఇళ్లను ఎందుకు కూల్చారని ప్రశ్నించారు. వారి వెనుక ఎవరు ఉన్నారని తెలియజేయాలని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీంతో ఎట్టకేలకు కమిషనర్ ఎస్ అలీం భాష బయటకు వచ్చి సమాధానం చెప్పారు. అన్ని విషయాలు చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ గత 32 సంవత్సరాల నుండి తమకు రావలసిన నష్టపరిహారం కోసం ఎసిసి కార్మికులు పోరాడుతూనే ఉన్నారని అన్నారు. 2014లో సెంట్రల్ లేబర్ కోర్టు, హైకోర్టుల వడ్డీతో సహా చెల్లించాలని యజమానులను ఆదేశిస్తూ తీర్పునివ్వడం జరిగిందని అన్నారు. దానిని అమలు చేయలేకపో యారని అధికార యంత్రాంగాన్ని విమర్శించారు. ఎసిసి కార్మికుల కుటుంబాలు నేటికీ అర్థాకలితో అలమటిస్తున్నారని అన్నారు. 150 మందికి పైగా కార్మికులు చనిపోయారని అన్నారు. నష్టపరిహార పోరాట సాధన కమిటీ కన్వీనర్ స్టీఫెన్ మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఎసిసి కార్మికుల నష్టపరిహార సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. ఏఐఎఫ్టియు న్యూ నాయకులు కె కోటేశ్వరరావు మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల పోరాటానికి ప్రజాతంత్ర వాదులు, ప్రజలు, వివిధ రంగాల్లో ఉన్న కార్మికులు మద్దతు తెలియజేయాలని కోరారు. సిపిఐ నాయకులు కంచర్ల కాశయ మాట్లాడుతూ నష్టపరిహారం చెల్లించే తవరకు పోరాటం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి వెంకట్ రెడ్డి, బి వెంకటేశ్వర్లు, కే కరుణాకర్ రావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, సిఐటియు రాజధాని కమిటీ అధ్యక్షులు ఎం రవి, తాడేపల్లి కేసీ వర్క్స్ నష్ట పరిహార పోరాట సాధన కమిటీ సభ్యులు బి అంకయ్య, ఎం ఆశీర్వాదం, వై రమాదేవి, నవనీతం, సూర్య ప్రకాష్, యు రమ్య, బి ఎస్ ఎస్ తదితరులు పాల్గొన్నారు. తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. దీక్షలను రమాదేవి ప్రారంభించారు.

లోకేష్ నుంచి పిలుపు : ఈ సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ నుంచి సిమెంటు ఫ్యాక్టరీ పోరాట కన్వీనర్ కూరపాటి స్టీవెన్‌కు పిలుపువచ్చింది. కార్మికుల సమస్యను చర్చించడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు సంకేతాలు పంపింది.

నిరసన ప్రదర్శన

కమిషనర్ చాంబర్ ఎదుట ఆందోళన